ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 18.09.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాల్లోని **ITI** లను AI ఆధారిత శిక్షణా కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడానికి అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

2. నిర్మాణాత్మకంగా రూపొందించిన **GST** విధానం వల్ల రోజువారీ గృహోపకరణాలు, వ్యవసాయ ఉత్పత్తులు మరింత చౌకగా లభిస్తాయని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

3. భారత జాతీయ భద్రతకు అలాగే ప్రాంతీయ, అంతర్జాతీయ స్థిరత్వానికి – సౌదీ అరేబియా, పాకిస్తాన్ ల మధ్య జరిగిన వ్యూహాత్మక, పరస్పర రక్షణ ఒప్పందంపై అధ్యయనం చేస్తామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

4. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**SITHARAMAN – ITIs**

రాష్ట్రాల్లోని పారిశ్రామిక శిక్షణ సంస్థలు **ITI** లను AI ఆధారిత శిక్షణా కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడానికి అవసరమైన పూర్తి నిధులను కేంద్రం అందిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్ మెంట్ వార్షిక సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి... మారుతున్న పరిశ్రమల అవసరాలను తీర్చడానికి **ITI** లను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు చెప్పారు. గత రెండు, మూడు వార్షిక బడ్జెట్ లలో

మానవ శక్తి నైపుణ్యానికి మద్దతిచ్చేందుకు ప్రభుత్వం నిబంధనలు రూపొందిస్తోందని, అలాగే కొన్ని ప్రోత్సాహాలతో యువతకు శిక్షణ ఇస్తోందని కూడా చెప్పారు.

NSD

**VAISHNAW - GST REFORMS**

ఆదాయపు పన్ను చట్టం వస్తువులు, సేవల పన్నులో పెద్ద ఎత్తున ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన **PAFI** వార్షిక ఫోరమ్ 2025 సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి... నిర్మాణాత్మకంగా రూపొందించిన **GST** విధానం వల్ల రోజువారీ గృహోపకరణాలు, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మరింత చౌకగా మారతాయన్నారు. డిమాండ్ కంటే వస్తువుల ధరలు తక్కువగా ఉన్నప్పుడు చెప్పుకోదగిన అభివృద్ధి సాధించవచ్చని అన్నారు.

బైట్ ... వైష్ణవ్ ... **GST**

రైల్వే ప్రయాణికుల భద్రతపై మాట్లాడుతూ వైష్ణవ్... రైల్వే భద్రతా ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం ప్రతి యేడాది ఒక లక్షా 30 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తోందని అన్నారు. 2013-14 లో సంవత్సరానికి జరిగిన ప్రమాదాల సంఖ్య 170 నుండి ఇప్పుడు 31 కి తగ్గిందని చెప్పారు. సాంకేతికతలో ప్రభుత్వం అనేక పెట్టుబడులు పెట్టిందని, నిర్వాహణ పద్ధతులు మెరుగుపరిచిందని మంత్రి తెలిపారు.

బైట్ ... వైష్ణవ్ ... **SAFETY**

NSD

**SHAH - NITISH BIHAR MEETING**

బీహార్ లో రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా అక్కడ రాజకీయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. జెడియూ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈరోజు పాట్నాలో బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కలిశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ జైశ్వాల్, జెడియా కార్యనిర్వాహక జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఝా, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ, బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ వినోద్ థావ్డే, జెడియూ సీనియర్ నాయకుడు, మంత్రి విజయ్ కుమార్ చౌదరీ, కొంతమంది సీనియర్

నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల విషయాల గురించి ఈ సమావేశాల్లో వారు చర్చించారని పార్టీ వర్గాలు తెలియజేశాయి. బీహార్ లో ఒక రోజు పర్యటన నిమిత్ అమిత్ షా నిన్న సాయంత్రం ఆ రాష్ట్రానికి చేరుకున్నారు.

NSD

**ECI**

ఢిల్లీలో భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇన్వెస్ట్ గేషన్ రివిజన్ SIR 2025 ను విజయవంతంగా నిర్వహించడానికి సన్నాహాలు ప్రారంభించింది. దేశ రాజధాని లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారులను నియమించామని, సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చామని ఢిల్లీ ఎన్నికల ముఖ్య కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 2002 లో సవరించిన ఓటర్ల జాబితాను సంబంధిత వెబ్ సైట్ లో అప్ లోడ్ చేశారని, ఢిల్లీ ప్రజలు తమ పేర్లను ధృవీకరించుకోవడానికి ఈ ఓటరు జాబితాను పరిశీలించాలని ఢిల్లీ సీఈవో కోరారు.

NSD

**EXTERNAL AFFAIRS**

భారత జాతీయ భద్రతకు అలాగే ప్రాంతీయ, అంతర్జాతీయ స్థిరత్వానికి – సౌదీ అరేబియా, పాకిస్తాన్ ల మధ్య జరిగిన వ్యూహాత్మక, పరస్పర రక్షణ ఒప్పందంపై అధ్యయనం చేస్తామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సౌదీ అరేబియా, పాకిస్తాన్ ల మధ్య ఒక ఒప్పందం కుదిరిందని మీడియాలో వచ్చిన వార్తలకు స్పందిస్తూ విదేశీ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్... భారతదేశ జాతీయ ప్రయోజనాలు కాపాడడానికి అన్ని రంగాల్లో సమగ్ర జాతీయ భద్రత కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

NSD

**RAJNATH-MANTHAN 2025**

మంథన్ 2025 జాతీయ సదస్సును రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. "వికసిత్ భారత్ 2047 కు వ్యూహాత్మక ప్రణాళిక " అనే ఇతివృత్తంతో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుంది. రక్షణ శాఖకు చెందిన భూముల నిర్వహణలో

అధునాతన డిజిటల్ సాధనాలు , సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు, నిపుణులు పాల్గొంటారు.

NSD

**PM-MP SWADESHI**

పండగల సమయంలో స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. నిన్న మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి... ప్రజలు కొనేది లేదా అమ్మే ప్రతీ వస్తువు దేశీయంగా తయారు చేసినవే అని నిర్ధారించుకోవాలని కోరారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం కోసం స్వదేశీని ఒక సాధనంగా ఉపయోగించారని గుర్తుచేస్తూ... స్వదేశీ అనేది ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశానికి పునాదిగా మారాలని అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి స్వదేశీ**

NSD

**TELANGANA- SWASTH NARI**

స్వస్త్ నారి-సశక్త పరివార్ ప్రచారం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2 వరకు మహిళల కోసం 20 వేల 600 ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ తెలిపారు. నిన్న హైదరాబాద్ లో జరిగిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి ఈ విషయం చెప్పారు. ఇందులో క్యాన్సర్ , రక్తహీనత, క్షయ, సికిల్ సెల్ వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. వీటితో పాటు , మాతా, శిశు ఆరోగ్య సేవలు , పోషకాహారం పరిశుభ్రతపై అవగాహన కల్పించడం , స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడం వంటివి కూడా చేపడతామని మంత్రి పేర్కొన్నారు.

NSD

**IMD- WEATHER**

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తీరప్రాంతం , కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్‌లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

గోవా,  మధ్య మహారాష్ట్రతో సహా పలు పశ్చిమ రాష్ట్రాలలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని వాతావరణ సంస్థ తెలిపింది.

NSD

**MANOGYAN DP-I 18.09.2025**

**SITHARAMAN - ITIs**

Union Finance Minister Nirmala Sitharaman has said that the Centre will provide full funding required to upgrade Industrial Training Institutes, ITIs in the States into AI-driven training centres. Addressing the annual symposium of the Indian Foundation for Quality Management in New Delhi, Ms. Sitharaman said that ITIs are being upgraded to meet the changing need of industry. The Minister stated that over the past two to three annual budgets, the government has made provisions to support the skilling of manpower. She said that the government is also ensuring that the youth are trained with certain incentives. The Minister urged the industry to partner with the government in skilling youth of the country.

**(Byte - Nirmala Sitharaman)**

Ms. Sitharaman underscored that the government has identified some institutes of excellence like IIT for setting up institutions of excellence for AI-related Research and development and training. She said the training will focus on four different areas - agriculture, education, health, and urban living.

**(Byte - Nirmala Sitharaman)**

**https://x.com/nsitharamanoffc/status/1968556097096282249**

**<><>DIPENDRA/1200**

**MANOGYAN DP-I 18.09.2025**

**VAISHNAW - GST REFORMS**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has said that significant reforms have been done in the Income Tax Act and the Goods and Services Tax. Addressing the PAFI Annual Forum 2025 in New Delhi, Mr. Vaishnaw stated that the way GST has been structured, it will make everyday household items and agricultural products more affordable. He said, when the prices of the goods will be lower than the demand will get a significant boost.

**(Byte - Ashwini Vaishnaw)**

On the issue of Safety of Railway passengers, Mr Vaishnaw said that

the Indian Railway spends more than one lakh 30 thousand crore every year on safety-related projects. He said, due to consistent efforts of the government, the number of accidents have come down from 170 per year in 2013-14 to 31. The Minister stated that the government has made substantial investments in technology and improved maintenance practices.

**(Byte - Ashwini Vaishnaw)**

<><>DIPENDRA/1129

**MANOGYAN : SUSHMA DP-I 18.09.2025**

**SHAH NITISH BIHAR MEETING**

In Bihar, political activities are gaining momentum in view of upcoming Bihar Assembly Elections. JD(U) President and Chief Minister Nitish Kumar today called on senior BJP leader and Union Home Minister Amit Shah in Patna. BJP State President Dr. Dilip Jaiswal, JD(U) working national President Sanjay Jha, Deputy Chief Minister Samrat Choudhary, BJP Bihar Affairs in charge Vinod Tawade, Senior JD(U) leader and minister Vijay Kumar Choudhary and some senior leaders were present during the meeting. Sources said the JD(U) and BJP top leaders discussed matters related to Bihar assembly elections during the meeting. The meeting comes at a time when political activities are gaining momentum and leaders of constituent parties of NDA are making statements regarding seat distribution. Mr. Shah is on a day-long visit to the state and will interact with party leaders, workers, and elected representatives in Dehri-on-Sone and Begusarai.

**DHARMENDRA/PATNA/MAIL/1143HRS**

**ECI**

The Election Commission of India (ECI) has started preparations for successful conduct of the Special Investigation Revision (SIR) 2025 in Delhi. The Office of the Delhi Chief Electoral Officer (CEO) said in a release that the Booth Level Officers have been appointed in all Assembly Constituencies in the national capital while all concerned officers have been imparted training. Voter list of SIR held in the year 2002 has been uploaded on the Delhi CEO website – www (dot) ceodelhi (dot) gov (dot) in (slash) Electoral Roll 2002. The Delhi CEO has urged the people of Delhi to go through this voter list to verify their names.

**MEA:**
The Ministry of External Affairs today said it will study the implications of the strategic mutual defence pact between Saudi Arabia and Pakistan for India's national security as well as for regional and global stability. In response to media queries on reports of the signing of the pact between Saudi Arabia and Pakistan, Ministry spokesperson Randhir Jaiswal said government remains committed to protecting India’s national interests and ensuring comprehensive national security in all domains.
**<><><>**

**RAJNATH SINGH MANTHAN 2025**

Defence Minister Rajnath Singh will inaugurate the two-day national conference, MANTHAN 2025, in New Delhi today. The conference is being organised by the Directorate General of Defence Estates on the central theme of the Strategic Roadmap to Viksit Bharat @2047. It will focus on the evolving role of the Defence Estates Department in re-imagining defence land management, leveraging advanced digital tools and technologies and strengthening governance frameworks and sustainability.

**<><><>**

**PM-MP SWADESHI**

Prime Minister Narendra Modi has emphasised that the festive season is also a time to reaffirm the mantra of Swadeshi. After laying the foundation stone and inaugurating development works at Dhar in Madhya Pradesh yesterday, Mr Modi urged citizens to ensure that whatever they buy or sell is made in India. Recalling Mahatma Gandhi’s use of Swadeshi as a tool for independence, he said that it must now become the foundation of a developed India.

**[S/B- PM MODI ON MADE IN INDIA -34 SEC]**

**TELANGANA- SWASTH NARI**

In Telangana, the State Health department will be organising over 20 thousand 600 health camps for women across the state till 2nd next month under the Swasth Nari-Sashakt Parivar campaign. State Health Minister C. Damodar Raja Narasimha announced this at the inauguration event of a Community Health Centre in Hyderabad yesterday. During the 16-day campaign of the Ministry of Health and Family Welfare, health check-ups

and screening camps for non-communicable diseases, cancers, anaemia, tuberculosis and sickle cell disease will be held. He said it will also provide maternal and child healthcare services, promote awareness on nutrition and hygiene, and encourage voluntary blood donation to strengthen public health. The Minister said specialist consultations will be available at Telangana Vaidya Vidhana Parishad hospitals and teaching hospitals, while mega health camps with super-specialist doctors will be conducted in each district.

**<><><>M S LAKSHMI/HYDERABAD/MAIL/0744HRS**

**IMD- WEATHER**

The India Meteorological Department hasforecast heavy to very heavy rainfall at isolated places across the Southern states over Andhra Pradesh, Coastal Karnataka, Kerala, Tamil Nadu, Puducherry and Karaikal. It has also predicted heavy rainfall over North Eastern states, West Bengal and Sikkim. Similar conditions will also prevail in western region state including Goa and Madhya Maharashtra. The Weather Agencyhas further forecast thunderstorms with lightning in parts of Bihar, Jammu-Kashmir-Ladakh, Jharkhand and Odisha.